తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
25 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి

○సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్షలి



వార్తా లోపలి పేజీలో

## రంగుల రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ..!

### అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

**మంథని, (జనంసాక్షి) :**



ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం బీఆర్ఎస్ పార్టీ నైజం.. అని వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు రాళ్లకు, టెంట్ లకు కూడా పింక్ కలర్ వేశారని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల, ఐటి పరిశ్రమల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. కానీ మాది కాంగ్రెస్ జాతీయ పార్టీ..మాకు కొన్ని విలువలు, విధానాలు, స్పష్టమైన వైఖరి ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీలకు అలాంటివి ఉండవనేది మరోసారి వారి వైఖరి వల్ల స్పష్టమైందని ఎద్దేవా చేశారు.

## అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్

**చిగురు మామిడి మార్చు 24(జనంసాక్షి):** అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా "స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ గారు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు మరియు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పల్లె ప్రకృతి వనం శుభ్రపరిచారు మరియు క్రీడా ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చారు. స్వచ్ఛత మన ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థినులు గ్రామస్థులకు వివరించారు.గ్రామంలో చెత్తను సక్రమంగా పారవేయడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి,బోధన సిబ్బంది మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో సామాజిక బాధ్యతాభావం పెంపొందించడంతో పాటు, గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై మంచి సందేశాన్ని అందించారు.




## రైతన్నకు తోడుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, మార్చి 24 (జనం సాక్షి ):**
నియోజకవర్గంలో రైతన్న సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందు వరసలో ఉంటూ రైతన్నలకు అండగా ఉంటున్న గొప్ప నాయకుడని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పేర్కొన్నారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మొక్క జొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలాంటి సమస్య అయినా సరే అడగగానే తీర్చే నాయకులు న్నంత కాలం అభివృద్ధి పరుగులుపెడుతుంది అనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరే సాక్ష్యం అని అన్నారు.రైతుల కోరిక మీద మొక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రనీ ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరిగిన రైతులు నష్టపోకుండా ఉండాలనే సదుద్దేశంతో 24 గంటల్లోనే కరీంనగర్ జిల్లాలోనే ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు కేటాయించడం ఎమ్మెల్యేకు రైతుల పట్ల చొప్పదండి నియోజకవర్గం పట్ల ఉన్న ప్రేమ కు నిదర్శనంగా నిలిచింది.ఒక రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వాడిగా కొనుగోలు కేంద్రనీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి చొప్పదండి మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మహేష్ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి అవస్థలు పడకూడదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తమకు తెలియజేయాలని నిత్యం రైతులకు వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చైర్మన్ మహేష్ తెలిపారు.

## భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

### అధికారులకు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశం

**చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

**మల్యాల మార్చి 24 (జనంసాక్షి)**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు జరగనున్న శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం ఆలయ ఈవో మరియు అధికారులతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షా స్వాములకు భక్తులకు భారీ సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుంటారని మాల విరమణ, కేశఖండనము,కొనేట్లో స్నానానికి, స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.వేసవికాలం కావున తాగునీటికి ఇబ్బంది కలవకుండా చూడాలని,కోనేటిలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి



అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్,ఆర్డీవో మధుసూదన్,డిపివో మదన్ మోహన్, ఆలయ ఏవో అంజనా రెడ్డి, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు,సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపరాదు: ఎస్సై

**పెద్ద కొడప్గల్ మార్చి 24 (జనం సాక్షి ):**
మద్యం సేవించి వాహనం నడపరాదని పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ గేటు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వాహనదారులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, పరిమితి మించి వాహనంలో కూర్చోబెట్టరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# కేంద్ర ప్రజా వ్యతిరేక చట్టాల రద్దు

## ధరలు తగ్గించాలి : సిపిఎం



**కరీంనగర్ టౌన్ మార్చి 24 ( జనం సాక్షి )**జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని, అప్పుడే ప్రజలకు పూర్తి ప్రయోజనం అందుతుందని అన్నారు. ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, స్థానిక సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు కొనసా గిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడి కందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, జి.రాజేశం, ఎడ్ల రమేష్, డి నరేష్ పటేల్, కొప్పుల శంకర్ నాయకులు మాతంగి శంకర్, గుండేటి వాసుదేవ్,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పేరుకపోయిన పూడికను తీయుస్తున్న కార్పొరేటర్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనం సాక్షి) :** 18వ డివిజన్ హనుమాన్ నగర్ ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాల నుండి నిండిపోతున్న డ్రైనేజీలోని పూడికను స్థానిక కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి తీయిం చారు. డివిజన్ ప్రజలు డ్రైనేజీ సమస్య ఉందని తెలుపడంతో డ్రైనేజీ కుండీలు, కాలువలను మంగళవారం మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది చేత ప్రత్యేక చర్యలతో శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....ప్రజల ఆరోగ్యం – మా ప్రాధాన్యం, శుభ్రత – మా బాధ్యత అనే లక్ష్యంతో వేగవంతమైన చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల సమయంలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం నా కర్తవ్యంగా భావిస్తూ, సమస్యల పరిష్కారమే నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపా రు. రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని, డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆయన వెంట డివిజన్ ప్రజలు ఉన్నారు.

## విద్యుత్ బస్సులను RTC అప్పగించాలి - CITU ధర్నా




**కరీంనగర్ టౌన్ మార్చి 24 ( జనం సాక్షి )**కరీంనగర్ 2 డిపో ఎదుట జ×ఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవీ యాక్ట్ 2019 మరియు విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీలుతీవ్ర సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్ మొత్తం ఆర్టీసీ చేతుల్లోనే ఉండాలని, ప్రస్తుతం అమలవుతున్న గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (+జజ) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల ప్రైవేట్ కంపెనీలకే లాభాలు దక్కుతున్నాయని, ఆర్టీసీపై భారీ ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీలను ఆర్టీసీకి ఇవ్వాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ స్వయంగా నడపాలని, ఖర్చు–ఆదాయం మధ్య తేడాను ప్రభుత్వాలు భర్తీ చేయాలని కోరారు. అలాగే భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం ఆపాలని, భవిష్యత్తులో ఆర్టీసీ విస్తరణకు అవరోధాలు రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యు. శ్రీనివాస్, కోశాధికారి జి. రాజేశం, నాయకులు పున్నం రవి, కొప్పుల శంకర్, పుల్లెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**ముస్తాబాద్ మార్చి 24 (జనం సాక్షి)**మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చేనెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14వ తేదీన బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళ వారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశనిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలోఅన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో జిల్లాలో వివిధ మండలాల దళిత సంఘాల నాయకులు కొమ్ము బాలయ్య, కత్తెర దేవదాస్, రాములు, మండపల్లి దేవయ్య, మధు, కుల బంధువులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్త గనులను ఏర్పాటు చేయాలి

## ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసీరెడ్డి సీతారామయ్య



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనంసాక్షి):** సింగరేణిలో గత 15 సంవత్సరముల నుండి కొత్త గనులు రాకపోవడం వల్ల కంపెనీ భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం, యజమాన్యం కలిసి కొత్త గనులను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసీరెడ్డి సీతారామయ్య కోరారు. మంగళవారం ఓసీపీ–3, వకీల్‌పల్లి మైన్, బేస్ వర్క్‌షాప్, షవల్స్ అండ్ డ్రిల్స్, సిహెచ్‌పి, అర్జీ–2 వర్క్‌షాప్‌లలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్లు నిర్వహించారు. ఈ మీటింగ్‌లలో ముఖ్య అతిథులుగా వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శిలు వైవి రావు, ముష్క సమ్మయ్య, వీరభద్రంలు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గత 15 సంవత్సరముల నుండి కొత్త మైన్సు రాకపోవడం వల్ల కంపెనీ భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్త మైన్సు లకు పర్మిషన్లు తీసుకురావాలన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి రావలసిన 51 వేల కోట్ల రూపాయలు వెంటనే ఇప్పించాలని, తద్వారా కంపెనీని కాపాడాలన్నారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు 26 వేల కోట్ల రూపాయలు బకాయి పడగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బకాయిలు 51 వేల కోట్లకు చేరాయని దానిద్వారా విడిభాగాలు కొనడంలో గాని, కొత్త మిషనరీ కొనడంలో గాని సేఫ్టీ పరికరాలు కొనడంలో గాని ఇబ్బందికరంగా ఉందని రాబోవు రోజులలో కార్మికుల జీతాలు ఇవ్వడానికి కష్టాలు ఎదురవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము వెంటనే బకాయిలు చెల్లించాలన్నారు. గత ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలు అవాలంభించడం వల్లనే కోల్ బెల్ట్ ఏరియాలోని ఉద్యోగులు టిఆర్ఎస్ వారిని ఊడగొట్టారని ఇప్పుడున్న ప్రభుత్వము కూడా అదేవిధంగా అవలంబిస్తే వారికి పట్టిన గతే మీకు కూడా పడుతుందని హెచ్చరించారు. స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి ఒప్పుకున్నా ప్రధానమైన సమస్యలు సొంత ఇంటి పథకం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రిఫండ్ మారుపేర్ల కార్మికుల డిపెండెంట్‌లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, డిస్మిస్ కార్మికులకు మరొక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్చి 30వ తేదీన కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముందు జరుగు మహాధర్నాను విజయవంతం చేయడం ద్వారా యాజమాన్యంపై అలాగే రాష్ట్ర ప్రభుత్వంపై జరుగు పోరాటంలో యూనియన్ కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు కే. స్వామి, కే. రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ నాయకులు విష్ణ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**యైటింక్లయిన్ కాలనీ (పాలకుర్తి) మార్చి 24 (జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలో పర్యటించారు. పాలకుర్తి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, కన్నాల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, కన్నాల అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్‌లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత సామాగ్రిని పూర్తిస్థాయిలో విక్రయించాలన్నారు. కన్నాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రాథమిక విద్య ప్రమాణాలు అదే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని నక్కి రెడ్డి పల్లి(కన్నాల) అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదల పై శ్రద్ధ పెట్టాలని, నిబంధనల ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 3వ సారీ నాబార్డ్ అనుబంధ సంస్థ జాతీయ డైరెక్టర్గా ఎన్నికైనందుకు రవీందర్రావుకు సన్మానం

**గంభీరావుపేట మార్చి 24 (జనం సాక్షి):**నాబార్డ్ అనుబంధ సంస్థ జాతీయ డైరెక్టర్గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో రవీందర్రావు కి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ఊరు తో పాటు గంభీరావుపేట మండలంకు మరియు జిల్లాకు ఇంతస్థాయి ఎదగడానికి గర్వకారమునమని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, వారికి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ"ముందుగా నన్ను ఏకగ్రీవంగా చేసిన నాబార్డు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మీ అందరి సహ కారంతో ఆదరణతో మళ్లీ ఎన్నికైనందుకు నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మళ్లీ అవకాశాన్ని ఇచ్చినందుకుగాను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి మరి ముఖ్యంగా రైతులకు సేవలు అందిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తో పాటు టౌన్ అధ్యక్షులు వెంకట యాదవ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, రాజుపేట సర్పంచ్, మాజీ ఏఎంసి డైరెక్టర్, హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్, కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చిలక ప్రశాంత్ ఎగదండి స్వామి, గ్యార దేవరాజు, ఎగదండి అర్జున్, లింగం యాదవ్, దేవేందర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం..

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నాబార్డ్ అనుబంధ సంస్థ జాతీయ డైరెక్టర్గా ఎన్నికైనందుకుగాను రవీందర్రావు కి ఘనంగా శాలువాతో సన్మానించి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు, వీరితోపాటు పల్లె శ్రీనివాస్, గుడి కాడి శ్రీకాంత్,ఎర్ర శ్రీనివాస్,అరిగే రమేష్, బరిగల రమేష్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచుల సహకారంతోనే గ్రామాల్లో ప్రశాంతత

### ఎస్సై గణేష్



**ముస్తాబాద్ మార్చ్ 24 (జనం సాక్షి )** సర్పంచులు ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారంతోనే గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పాటు అలజడులు దొంగతనాలు జరగకుండా ఉంటాయని ఎస్ఐ గణేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండల సర్పంచ్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల ఏర్పాటుకు గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకుల సంపూర్ణ సహకారంతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని ఎస్ఐ గణేష్ పేర్కొన్నారు నేరాలు అలజడులు అరికట్టడంలో సీసీకే కెమెరాల పాత్ర పై వివరించారు అనంతరం ప్రతి గ్రామములో సీసీ కెమెరాలు ఉంటే నేరగాళ్లు త్వరగా దొరికిపోతారని ఎలాంటి సంఘటనలకు ఆస్కారం ఉండదని ఇటీవల కొన్ని యాక్సిడెంట్లు చేసి తప్పించుకుపోయే వారిని త్వరగా పట్టుకొని చట్టపరమైన శిక్షలు విధించే విధంగా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగా ఏఎన్ఎం జలేంధ్ర , కార్యదర్శి శ్రీనివాస్ సర్టిఫికెట్ అందుకున్నారు



**ముస్తాబాద్ మార్చి 24 జనం సాక్షి** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం సర్టిఫికెట్ అందుకున్న గోపాల్ పల్లి పంచాయతీ లో పనిచేస్తున్న ఏఎన్ఎం జలేంద్ర, పంచాయతీ కార్యదర్శి సిద్దుల శ్రీనివాస్ అందుకున్నారు. గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని ఏకైక గ్రామం గోపాలపల్లి ఎంపికైంది. ప్రభుత్వ ఉద్యోగులను సన్మానం జరిగింది కలెక్టర్

# సింగరేణి సంస్థపై ప్రభుత్వ జోక్యం ఆక్షేపనీయం

### ప్రభుత్వ జోక్యంతో నష్టాల్లోకి సింగరేణి సంస్థ

### ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య




**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతుందని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతారామయ్య, రాజ్ కుమార్ మాట్లాడారు. సింగరేణి సంస్థ పై ప్రభుత్వ జోక్యం కారణంగా నష్టాలకు గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల నుండి రావాల్సిన బొగ్గు విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణి అధికారులు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఊడిగం చేసే పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి పరిరక్షణ కోసం తమ యూనియన్ పోరుజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30 కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు వంట వార్పుతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ జాతర సందర్భంగా కార్మిక సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం యాజమాన్యం, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురా నున్నట్లు చెప్పారు.సింగరేణి సంస్థలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం నీలి పెడితే ప్రస్తుత ప్రభుత్వం కాలు పెట్టిందని వారు పేర్కొన్నారు. గత 12 సంవత్సరాల నుంచి సింగరేణి యాజమాన్యం ఒక కొత్త బొగ్గు బావిని కూడా ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఇప్పటికే తాడిచెర్ల ఓసిని ప్రైవేటుకు అప్పగించారని తెలిపారు. సింగరేణి పరిరక్షణకు శక్తివంచన లేకుండా ఏఐటీయూసీ పనిచేస్తుందని అన్నారు. 1992లో సింగరేణి సంస్థ బి ఎఫ్ఐఆర్ లోకి పోయిందని, ఏఐటియూస్ పోరాటంతోనే సింగరేణి సంస్థ మనుగడ కొనసాగిస్తుందని తెలిపారు. ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడిందని సీతారామయ్య, రాజకుమార్ వెల్లడించారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి కార్మిక సంఘాలు కలిసి రావాలని హితవు పలికారు. మినిమం వేజ్ బోర్డు చైర్మన్గా ఉన్న ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ సంఘటిత అసంఘటిత కార్మికులకు వేతనాలు ఎన్ని పెంచారు తెలుపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాదే, మంత్రులు, ఎమ్మెల్యేలు మావోల్లే అంటున్న జనక్ ప్రసాద్ సింగరేణిపై ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. ఐఎన్టియుసి సిఐటియు కార్మిక సంఘాల నాయకులు కార్మికుల సంక్షేమానికి, కొత్త గనుల ఏర్పాటుకు మాతో కలిసి రావాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మడ్డీ ఎల్లయ్య, వీరభద్రం, సమ్మయ్య, అశోక్, రంగు శ్రీనివాస్, అశోక్, శంకరయ్య, దాసరి శ్రీనివాస్, తిరుపతి, ప్రకాష్ , శ్రీనివాస్ , చీరాల కిరణ్ , మహేందర్ , కనకరాజు , జగన్ , ఈశ్వర్, టి రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి

### గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం



**చిగురుమామిడి మార్చి24(జనంసాక్షి):**గర్భిణులు,బాలింతలు,పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని,సకాలంలో ఇమ్యునైజేషన్ జరిగేలా చూడాలని సర్పంచ్ సాంబారి భారతమ్మకొమురయ్యలు పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ గర్భిణీలు తీసుకోవలసిన సమతుల్య ఆహారం,నియమిత ఆరోగ్య పరీక్షల అవసరం,తల్లి, శిశువు ఆరోగ్య సంరక్షణపై వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సాంబారి భారతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుల్తానా,ప్రణీత, ఏఎన్ఎం మమత,అంగన్వాడీ టీచర్లు మంగ,మావురవ్వ,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం

### డాక్టర్ అమరేందర్ రావు



**ముత్తారం మార్చి 24(జనంసాక్షి)** క్షయ వ్యాధిపై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాప్తిని నియంత్రించగలమని ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు అన్నారు.మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుండి టిబి వ్యాధి పైన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్షయ నివారణ అనేది సమాజంలోని అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. టీబీ బాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు.టీబీ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు,నవ్వినప్పుడు వారు టీబీని వ్యాప్తి చెందుతుందని అన్నారు.దీని అకారణంగా బరువు తగ్గడం,నిరంతర దగ్గు,రాత్రిపూట చెమటలు పట్టడం,విపరీతమైన జ్వరం ఉన్నట్లయితే ప్రభుత్వలకు వెళ్లి వైద్యులను సంప్రదించాల్సి ఉంటుందన్నారు.మార్చి 24వ తేదీన ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం జరుపుకుంటారు.ఈ సందర్భంగా టీబీ వ్యాధి లక్షణాలు,రోగ నిర్ధారణ,రోగి పాటించాల్సిన జాగ్రత్తలు,చికిత్స విధానంపై వైద్య బృందంతో ప్రజలకు ప్రత్యేకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన వంట నూనెల ధరల్లు



**ముస్తాబాద్ మార్చి 24 (జనం సాక్షి)**పశ్చిమాసియా యుద్ధం కారణంగా వంట నూనెల ధరలు పెరిగాయి. జనవరితో పోలిస్తే వంటనూ నెల ధరలు ఫిబ్రవరిలో ఇంకాస్త పెరిగినప్పటికీ మార్చిలో మరింత భగ్గుమన్నాయి. లీటర్ పామోలిన్ ధర రూ.145, సన్ఫ్లవర్ ఆయిల్ ధర రూ.175కు చేరాయి. బ్రాండ్ని బట్టి ధరలు మారుతున్నాయి. సన్ఫ్లవర్ నూనెపై రూ.21, పామోలిన్పై రూ.12, వేరుశనగ నూనెపై రూ.16 చొప్పున పెరిగాయి. రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయ్ను

## జన గణన విధుల కేటాయింపులో ఎస్టీటీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### టిఎస్ యుటిఎఫ్ తహశీల్దార్ వినతి




ఎల్లారెడ్డిపేట, మార్చి 24, (జనంసాక్షి) : జనగణన విధుల కేటాయింపులో ఎస్టీటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ నాయకులు మంగళవారం ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ జనగణన విధుల ఏన్యూమరేటర్‌గా ఎస్‌జిటిలను సూపర్వైజర్లుగా నియమించాలన్నారు. అదేవిధంగా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్‌లను జనగణన విధులలో నియమించాలన్నారు. అదేవిధంగా ఎస్‌జిటిలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదెపు శివకుమార్, మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కథల్లో భావ ప్రకటన నైపుణ్యం ఉండాలి

### ప్రముఖ కథా రచయిత: పెద్దింటి అశోక్ కుమార్



సిరిసిల్ల టౌన్ మార్చి 23 (జనంసాక్షి)సమాజంలో జరుగుతున్న సంఘటనలే కాకుండా మన చుట్టూ ఉన్నటువంటి సమస్యల్ని కథలుగా మలచవచ్చని కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. సిరిసిల్లలోని గీతా నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సారస్వత పరిషత్, శాంత ట్రస్ట్ సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు కథల రచన పై వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులకు కథల నిర్మాణం, పాత్రల రూపకల్పన, ప్రారంభం, మధ్య, ముగింపు వంటి అంశాలపై కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కథ అంటే కేవలం ఊహ కాదని, మన చుట్టూ జరుగుతున్న సంఘటనల్ని భావోద్వేగంతో వ్యక్తపరచడం అని, పరిశీలనా శక్తి, ఊహ శక్తి, భావ ప్రకటన నైపుణ్యం అవసరమని అన్నారు. జీవనమే కాకుండా కుటుంబ పరిస్థితులు, గ్రామీణ జీవన శైలిపై కథలు రాయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితివేత్త గరిపెల్లి అశోక్, కవి, ఎలగొండ రవి, పాఠశాల హెచ్.ఎం శారద, ఉపాధ్యాయులు సతీష్ బాబు,, జయంతి, ప్రభాకర్, మంజుల తదితరులు పాల్గొన్నారు

## మండల బిఆర్ఎస్ యువ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

### అరెస్టులతో విద్యార్థి యువకుల గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




గన్నేరువరం, మార్చి 24 (జనంసాక్షి):బీఆర్ఎస్ వి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి పిలు పునివ్వగా మంగళవారం గన్నేరువరం పోలీసులు బిఆర్ఎ స్ యువ నాయకులు బోయిని కుమార్, పాలెపు అజయ్, సమ్మెట అనిల్ ను ముందస్తు అరెస్ట్ చేశారు... ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.. ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయి. .ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదు.. విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరు కావున ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాల్సిందిగా కోరుచున్నాము అని హితవు పలికారు..

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



సైదాపూర్ మార్చి 24 (జనం సాక్షి) సైదాపూర్ మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన ఆకుల వేణు వృత్తిలో భాగంగా మంగళవారం రోజున ఉదయం తాడిచెట్టు ఎక్కి కల్లు గిస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు వెన్నుపూసకు మరియు ఒంటిపై తీవ్ర గాయం కాగా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వేణుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## రైతులు ఫామాయిల్ తోటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలి

### సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ మహమ్మద్ షఫియోద్దీన్



ఎల్లారెడ్డిపేట, మార్చి 24, (జనంసాక్షి) : రైతులు ఫామయిల్ తోటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ మహమ్మద్ షఫీయోద్దీన్ అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశ మందిరంలో మంగళవారం మహాసభ షఫీయోద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా షఫీయోద్దీన్ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా నిర్మేటలో ఆయిల్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారన్నారు. అందుబాటులో ఫ్యాక్టరీ ఉన్నందున ఈ ప్రాంత రైతులు పంట మార్పిడి చేసుకుని ఫామ్ ఆయిల్ తోటలను పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. 2025-26 సంవత్సర వార్షిక నివేదికను సెప్టెంబర్ 16, 2025 నుండి మార్చి 8, 2026 వరకు జరుపబడిన ఆదాయ, వ్యయాల పట్టిక 2026-27 సంవత్సరమునకు అంచనా బడ్జెట్‌ను సభలో సభ్యులకు వివరించారు. పంట రుణములు ట్రాక్టర్లు, గొర్రెలు, పాడి పశువులు, కర్షక మిత్ర రుణములు, స్వల్పకాలిక రుణాల కింద 12 కోట్ల 90 లక్షల 33 వేల 990 రూపాయలు, దీర్ఘకాలిక రుణాలు 13 కోట్ల 31,75,891 రూపాయలు రైతులకు అందించడం జరిగిందన్నారు. 33 వాయిదా మీరిన దీర్ఘకాలిక అప్పులు 39 లక్షల 55,441 రూపాయలు వసూలు చేయాలని సిబ్బందిని మహాసభలో సభ్యులు కోరారు. యూరియాతో పాటు 20,20,28 డిఏపి రైతులకు సకాలంలో అందజేయాలని సభలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, అధికారులకు విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని వారు కోరారు. మహాసభలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, బాండారి బాల్ రెడ్డి రైతులు మద్దుల శ్రీపాల్ రెడ్డి, లక్ష్మణ్, పాత తులసి, ఎరుపుల హనుమయ్య, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి విజయాలు.. భవిష్యత్తు కార్యాచరణపై

### రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత వెల్లడి




గోదావరిఖని, జనంసాక్షి :ఎన్టిపిసి రామగుండం అండ్ తెలంగాణ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక పత్రికా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సమావేశానికి రామగుండం, గోదావరిఖని, జ్యోతినగర్, కరీంనగర్ నుండి మీడియా సభ్యులు, సంస్థ సీనియర్ అధికారులు హాజరయ్యారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాలకు చెందిన మీడియా ప్రతినిధులతో ఎన్టిపిసికి మధ్య సమాచార మార్పిడిని, సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం అండ్ తెలంగాణ) చందన్ కుమార్ సమంత హాజరయ్యారు.ఈ సందర్భంగా హాజరైన సీనియర్ అధికారులలో ముకుల్ రాయ్, జీఎం (ఓ అండ్ ఎం) తెలంగాణ, మనీష్ అగర్వాల్, జీఎం (ఓ అండ్ ఎం) రామగుండం, అభిజిత్ దత్తా, జీఎం (మెయింటెనెన్స్ అండ్ ఏడీఎం) ఉన్నారు. బినోయ్ జోస్, జీఎం (ప్రాజెక్టులు), డి.ఎస్. రావత్, హెచ్ఓడి (టీఎస్), బిజోయ్ కుమార్ సిక్దార్, ఏజీఎం (హెచ్ఆర్) కూడా పాల్గొన్నారు.ఎన్‌టీపీసీ ఉద్యోగులు ప్రముఖులను సత్కరించారు. అనంతరం జ్ఞానానికి, సానుకూలతకు ప్రతీకగా దీప ప్రజ్వలన చేశారు. కార్యక్రమం సామరస్యపూర్వకంగా ఎన్టిపిసి గీతంతో సమావేశం ప్రారంభమైంది.ఎన్టిపిసి కార్యక్రమాలను, విజయాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేయడంలో నిరంతరం సహకారం అందిస్తున్న మీడియా ప్రతినిధులను పరిచయం చేసి అభినందించారు.సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఎన్టిపిసి రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, సంస్థ కార్యాచరణ పనితీరు, విజయాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలకమైన విషయాలను పంచుకున్నారు. కార్యాచరణ శ్రేష్ఠత, సుస్థిరత, నమ్మకమైన విద్యుత్ ఉత్పత్తి పట్ల ఎన్టిపిసి నిబద్ధతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అదే సమయంలో, పారదర్శకతను, ప్రజా విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు.ఆ తర్వాత జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, మీడియా ప్రతినిధులు యాజమాన్య బృందంతో ప్రశ్నలు అడుగుతూ.. అర్థవంతమైన చర్చలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజీఎం (హెచ్ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్, ఎన్టిపిసి, రామగుండం మీడియా సోదరవర్గంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని, విలువైన అనుభవాలను పంచుకున్నారు. ఆయన ప్రసంగాన్ని హాజరైన వారందరూ ఆప్యాయంగా స్వీకరించారు.

## జీడికే ఒకటవ గనిలో హెచ్ఎంఎస్ గేట్ మీటింగ్



గోదావరిఖని, జనంసాక్షి :హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి జీడికే వన్ ఇంక్లైన్ లో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ మాట్లాడారు. వన్ ఇంక్లైన్లో అండర్ గ్రౌండ్ లో సరిగా సరిగా గాలి లేదన్నారు. సపోర్ట్ మెటీరియల్ సరిపోవడం లేదన్నారు. అలాగే రూఫ్ బోల్టర్ మిషన్లు వాటికి సంబంధించిన ఓసులు, ప్రతి ఫేస్ కు ఉండాలనీ పేర్కొన్నారు. ఒక రూఫ్ బోల్టర్ మిషన్ మాత్రమే పిట్టర్ మేస్త్రి మిషన్ ఇవ్వుకొని, వేరే ఫేస్ కు తీసుక పోవాల్సిన అవసరం ఉంది అన్నారు. కార్మికులు డ్రెస్సులు. మార్చుకోవడానికి 137 సంవత్సరాల క్రితము ఉన్న మాదిరిగా చెక్క పెట్టెలో డ్రెస్సులు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.సింగరేణి యజమాన్యం లాకర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పడము జరిగిందన్నారు. ఇంతవరకు లాకర్స్ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మికులకు అతి త్వరలో లాకర్స్ ఏర్పాటు చేయాలని, డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు పెట్టాలని, ఎంవీటీసీ ట్రైనింగ్ అయి ఉన్న వారికి పోస్టింగ్ ఇవ్వాలని సూచించారు.డాక్టర్ ఫిట్ ఉన్నవారికి. ట్రైనింగ్ ఇవ్వాలని, డ్యూటీలో దెబ్బతాకిన కార్మికులు సింగరేణి ఏరియా హాస్పిటల్ కు పోయిన తరువాత పరిస్థితిని బట్టి కార్పొరేట్ హాస్పిటల్కు రిఫరల్ చేయాలని సూచించారు. హాస్పిటల్ లో సింగరేణి యజమాన్యం ఇస్తున్న డబ్బులు ట్రీట్మెంట్కు సరిపోవని , సింగరేణి యాజమాన్యం సొంతగా కొంత డబ్బులు కట్టాలని రియాజ్ అహ్మద్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఆర్ జీవన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అరెల్లి పోశం, సెక్రెటరీ రామచంద్రరావు, మల్లేష్ , నాయకులు పాల్గొన్నారు.

# ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ముగిసిన శిక్షణ



**గంభీరావుపేట మార్చి 24 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉన్నత చదువులు మరియు ఉద్యోగ కల్పన లక్ష్యంగా టాస్క్ మరియు కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచం లో అన్నీ విషయాల పైన సమగ్ర అవగాహన ఉన్నప్పుడే ఉద్యోగాలు పొందడం ఈజీ అని తెలిపారు .. ప్రభుత్వ ఉద్యోగానికైనా ప్రైవేట్ ఉద్యోగానికైనా,పోటీ పరీక్షలను కైనా అప్టిట్యూడ్ రీజనింగ్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి క్యాంపస్ ఇంటర్వ్యూలకు సెలెక్ట్ అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.. టాస్క్ ,కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇది చాలా అమూల్యమైన సమయమని, పోటీ పరీక్షల ప్రాముఖ్యతను కూడా వివరించారు..ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా మ్యాజిక్ బస్సు నాంది ఫౌండేషన్ నుండి పి. సాగర్ బాబు విద్యార్థులకు అనేక అంశాల పైన వివరణ ఇచ్చారు. హాజరైన దాదాపు 50 మంది విద్యార్థులకు మ్యాజిక్ బస్ నాంది ఫౌండేషన్ వారి సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ మరి అధ్యాపక బృందం చే విద్యార్థులకు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి వీ వాణి, డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్,శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# క్షయ వ్యాధి పై అవగాహన పెంపు అవసరం




## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి జనం సాక్షి:**క్షయ వ్యాధి (టిబి)పై ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. టిబి ఒక అంటువ్యాధి అయినప్పటికీ, సమయానికి గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని ఆమె పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా టిబి నిర్ధారణ, చికిత్స అందిస్తోందని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. టిబి రోగులను దూరంగా చూడకుండా, వారికి మానసికంగా తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆరోగ్య నియమాలను పాటించి టిబిని నిర్మూలించేందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ , ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల.నవ్యశ్రీ, ఏ.ఎన్.ఎం మన్నాల రాణి,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ తోగారు పాపమ్మ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు జరుగుతున్నాయన్న పెద్దిగారి యాదమ్మ

**ముస్తాబాద్ మార్చి 24( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉపసర్పంచ్ తన అధికారాన్ని మించి జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధి పనుల్లో ఎలాంటి కమిషన్లు ఉండకూడదని తాను చెప్పినందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పంచాయతీ కార్యాలయ తాళం విషయంలో నిబంధనలు పాటించకపోవడం వల్ల వివాదం ఏర్పడిందన్నారు.దళిత మహిళ సర్పంచ్‌గా ఉండడం తప్ప . తనపై అవమానకరంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్ యాదమ్మ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిజానిజాలు గుర్తించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలతోపాటు పాలకవర్గంతో పనిచేయడానికి నేను ముందుకు పోతుంటే కొంత మంది ఓర్వలేక నాపై ఆరోపణ చేయడం సరైన పద్ధతి కాదేమో అని అంటున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు



## పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ



**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో పశువులకు గాలికుంటు (Foot and Mouth Disease) నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమం పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహిం చబడింది. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆవులు, గేదెలకు టీకాలు వేయడం తో పాటు రైతులకు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.పశువైద్యశాల సిబ్బంది గ్రామంలోని పశువులందరికీ గాలికుంటు నివారణ టీకాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ, పశువులను వ్యాధుల నుండి రక్షించేందుకు రైతులు తప్పనిసరిగా సమయానికి టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ నారాయణ, గోపాలమిత్రలు కె. కుమార్, ఎం. శ్రీనివాస్, విజయ్, సహాయకుడు మల్లికార్జున్, రైతులు వైట్ల సాయిరాం, నాగేశ్వర్ రావు, ఫణి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి మహానీయుల జయంతి ఉత్సవాలు

## మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య




**గోదావరిఖని, జనంసాక్షి :**ఏప్రిల్ 5 నుంచి సామాజిక సమతా వేదిక ఆధ్వర్యంలో మహా నీయుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, గుమ్మడి కుమార్ స్వామి తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య. గుమ్మడి కుమార్ స్వామి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మహనీయుల ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 5 నుంచి 14 వరకు నిర్వహించే ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో కోటా రవి, హనుమంతు గౌడ్, పర్లపల్లి రవి, చింతకింది సంపత్, జేబీ రాజు, సత్యనారాయణ, నారాయణ చారి, పజిల్ నజీముద్దీన్, మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

## క్లబ్ అధ్యక్షులు తిరుపతి



**మల్లాపూర్,మర్చి 24(జనంసాక్షి)** మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో శ్రీ కనకసోమేశ్వర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అధ్యక్షులు పెరవల్లి తిరుపతి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత నేత్రవైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవ చేయడం అని అలాగే విశేష స్పందన వచ్చిందని అలాగే విద్యార్థులకు పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సుమారు 150 మంది కంటి వైద్య శిబిరానికి హాజరుకాగా 60 మందిని కంటి వైద్య శిబిరానికి పంపించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ఎస్సై అనిల్, మెట్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాగేష్, ముద్దం ప్రసాద్ గౌడ్, సామాజిక కార్యకర్త ఏ. వీ. ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లవాగు కాలువ నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

### భూషణరావుపేట గ్రామ పాలకవర్గం నీటిపారుదల శాఖ ఏఈకి వినతి పత్రం



**కథలాపూర్, మార్చి 24(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామానికి సరిహద్దుల్లో ఉన్న కోనాపూర్ రాళ్ళావాగు కాలువ నీళ్లు విడిచి భూషరావుపేట రైతుల పంటలు కాపాడాలని భూషణ్ రావుపేట గ్రామపంచాయతీ సర్పంచి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేసి నీటిపారుదల శాఖ ఏ ఈ కి ఇట్టి తీర్మానం అందించడం జరిగింది. ఇంకో 20రోజులు కాలువకు నీళ్లు సక్రమంగా ఇస్తే పంటలు గట్టేక్కుతాయి లేకుంటే నోటిదాకా వచ్చిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది కాలువకు నీళ్లు వదలకుంటే కలెక్టరెట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం లు నిర్వహించడం జరుగుతుంది అని తెలుపడం జరిగింది. మరియు గ్రామ మిషన్ భగీరథ పథకం తాగునీరు గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులు ఉండగా గత మూడు నెలలుగా రెండు ట్యాంకులకు నీరు రావడం లేదు మిషన్ భగీరథ అధికారులు నిరవేయగా వారు మోటర్ కాలిపోవడం వల్ల గత కొన్ని రోజులు మీరు రాని మాట వాస్తవమే అని తెలియజేశారు ఈ సమస్య పరిష్కారం చేయండి అని వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి నీళ్ల ఇబ్బందిని పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గ్రామ పెద్ద మనుషులు గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఎల్‌వోసి చెక్కు అందజేత



**ముత్తారం మార్చి 24(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రానికి చెందిన సోమిశెట్టి గడ్డం రవి అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరగా వైద్య ఖర్చుల కోసం సహాయం కొరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశ్రమించగా మంగళవారం సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 1,50,000 రూపాయల విలువగాల ఎల్వోసి చెక్కు ను బాధితుడికి మంత్రి హాస్పిటల్ మంత్రి సహాయకుడు అందజేశారని తెలిపారు.హాస్పిటల్ ఖర్చులను సహకరించిన మంథని శాసనసభ్యుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# గ్రామాభివృద్ధికి అందరూ సహకరించండి

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు



**రామగిరి జనం సాక్షి:** గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ జరిగింది. గ్రామ సమగ్ర అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పి.వి.రావు పిలుపునిచ్చారు. గ్రామ శుభ్రత, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి కుటుంబం గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్న మణితేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరం



**బోధన్, మార్చి 24 ( జనంసాక్షి )** : ప్రజా పాలనలో భాగంగా మంగళవారం సాలూర మం డల కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సాలూర ఆరోగ్య కేంద్రం వైద్యులు రాజ్ కుమార్ తో పాటు మరి కొంతమంది వైద్యులు గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్యకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవడంతోపాటు వారికి ఉచితంగా మందులను సైతం అందించడం జరిగిందని అన్నారు. ప్రజాపాల్లో పాలనలో అధికారులు సూచించిన విధంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, స్థానిక సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఉప సర్పంచ్ బుయ్యన్ సురేష్, అల్లే రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుద్రూరు ప్రమాద సంఘటనలో

# క్షతగాత్రులను వెంటనే తరలించాలని సీపీ ఆదేశాలు

**బోధన్, మార్చి 24 ( జనంసాక్షి ) :** రుద్రూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన భారీ రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా పోలీస్ కమీషనర్ సీపీ సాయి చైతన్య పర్యవేక్షించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోధన్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీజీ 16 జెడ్ 0102 నంబరు ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న లారీ నెంబర్ టీఎస్ 22 టి 3348 గల లారీని అతివేగంగా బస్సు ఢీ కొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 18 మందికి గాయాలయ్యాయి. హుటాహుటిన సీపీ సాయి చైతన్య సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ కు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను తెలుసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు రోడ్ స్టాపర్లు , రోడ్డు డివైడర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ను నియంత్రించి వాహనాలను జెసిబి సహాయంతో పక్కకు తరలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మెరుగైన వైద్య సేవల కోసము క్షతగాత్రులను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సీపీ వెంట బోధన్ ఎసిపి పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రుద్రూర్ ఎస్సై సాయన్న, బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఆర్టీసీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్‌లోని యూజీడీల నిర్మాణంపై పూర్తిస్థాయి విచారణ జరపాలి




**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలవడం జరిగింది అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపి విచారణ జరిగేంతవరకు అట్టి బిల్లులు చెల్లించకుండా చర్యలు తీసుకోవాలని అవినీతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కె కనకరాజ్ సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ నగర సమావేశం ఉద్దేశించి ఈ సందర్భంగాసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్ తో కలిసి సిపిఐ నగర కార్యదర్శి కె కనకరాజ్, సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ "రామగుండం నగరపాలక సంస్థ లో ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం ఏడు ప్యాకేజీలుగా టెండర్ల పిలవడం జరిగిందని కానీ రామగుండం కార్పొరేషన్ లో గల కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి 0.5 టు 1.5% లెస్ పర్సంటేజ్ తో ఆ పనులను దక్కించుకోవడం వెనుక అధికారులు కాంట్రాక్టర్లు భారీ అవినీతికి పాల్పడ్డట్టుగా స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఇట్టి టెండర్ పనులు ఆర్సిసి పైపులు వినియోగించడంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నాణ్యతతో నిర్మించడం చాంబర్లను నాణ్యతతో కట్టాలని వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ అట్టి టెండర్స్ పొందిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు నిర్వహించారని ఆర్సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులను వాడి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా యూజీడీలు నిర్మించారని సూర్య ఆరోపించారు.వాస్తవంగా సి.డి.ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కార్మికుల జీతభత్యాలకు గాని మున్సిపల్ ఎమర్జెన్సీ వ్యవహారాలకు గాని వాడాల్సి ఉన్నప్పటికీ కమిషన్లకు ఆశపడి ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు కార్పొరేషన్ లో గల ట్రాక్టర్లు కుమ్మక్కై ఆ యొక్క డబ్బును అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఏడు ప్యాకేజీలుగా కేటాయించే విధంగా చేసుకొని అతి తక్కువ లెస్ పర్సెంటేజ్ తో ఈ పనులు దక్కించుకోవడం జరిగిందని అన్నారు. అలా దక్కించుకోవడం వల్ల ఇటు కార్పొరేషన్ కు అటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రామగుండం కమిషనర్ గారు ఇట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి క్వాలిటీ కంట్రోల్ విభాగంతో నాణ్యత ప్రమాణాలు చెక్ చేయడంతో పాటు ఈ అవినీతిలో భాగస్వామ్యమైన అధికారుల పైన కాంట్రాక్టర్ల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విచారణ పూర్తయినంతవరకు ఇట్టి బిల్లులను చెల్లించకుండా ఉండాలని సూర్య డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు అట్టి బిల్లులు చెల్లిస్తే రేపు శాఖాపరమైన న్యాయపరమైన చర్యలకు బలికాక తప్పదని సూర్య హెచ్చరించారు. అంతేకాకుండా ఈరోజు 24 తారీకు వరకు ఇంకా 125 మంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమని అధికారుల పొట్ట నింపుకోవడానికి కార్మికుల పొట్ట కొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఆరోజు స్టాంపు డ్యూటీ నిధులను అభివృద్ధి కోసం కేటాయించకుండా కార్మికుల జీతాలకు డిపాజిట్ చేసి ఉంటే ఈరోజు కార్మికులకు ఈ దుస్థితి వచ్చి ఉండేది కాదు కదా అని అన్నారు. రేపటిలోగా కార్మికుల జీతాలు చెల్లించినట్లయితే 26 తారీకున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చెప్పి హెచ్చరించారు. ఈ కార్యవర్గ సమావేశంలో మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రేణిగుంట్ల ప్రీతం, తొడుపునూరి రమేష్, రాణవేణి సుధీర్, ఆసాల నవీన్, శనిగరపు తిరుమల, సాధుల శివ, పోతరాజు నాగరాజు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ డబ్బులు డిపాజిటర్లకు అందించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్



**జనం సాక్షి**సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని, కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందన్నారు. 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, కంపెనీ ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల , కోడం రమణ, సిపిఎం నాయకులు ఆడెపు రజిత,సందుపట్ల పోచమల్లు, గోవర్ధన్,సహారా బాధితులు బొడ్డు వీరేశం,నందం , లక్ష్మీపతి ,నరేష్ ,సదానందం , కవిత,సుజాత,లక్ష్మి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**రామగిరి, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లె (జల్లారం) గ్రామంలో మంగళవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ వేముల శ్రీనివాస్ ఉప సర్పంచ్ రమేష్ పాలకవర్గ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి లాంచనంగా పనులను ప్రారంభించారు. జల్లారం గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు ఈజీఎస్ నిధుల నుంచి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓపీ సేవలను మరింతగా పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**బోధన్, మార్చి 24 ( జనంసాక్షి )** : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆసుపత్రిని అనునిత్యం ఎంతమంది రోగులు సందర్శిస్తున్నారు, ఎక్కువగా ఎలాంటి వ్యాధులకు సంబంధించిన చికిత్సల కోసం వస్తున్నారు అని ఆరా తీశారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఒకే గైనకాలజిస్టు డాక్టరు సేవలు అందుబాటులో ఉన్నందున మరో గైనకాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదలకు సైతం చొరవ చూపుతానని అన్నారు. అయితే రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ముఖ్యంగా అవుట్ పేషంట్ రోగులకు అందిస్తున్న సేవలను మరింతగా పెంపొందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ లో ఫుడ్ పాయిజనింగ్, డీహైడ్రేషన్ వంటి కేసులు ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని రకాల ఆరోగ్య సేవలను స్థానికంగానే అందించాలని, అత్యవసరం అయితేనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు.

# నర్సరీ టెండర్‌లలో అనుభవం గల కాంట్రాక్టర్లు మాత్రమే అనుమతి ఇవ్వాలి

## ఎస్టిమేట్‌లో లోపాల వల్ల నష్టాలు వస్తాయి

## ఎస్వోటు జీఎం రాంమోహన్‌కు వినతి



**రామగిరి జనం సాక్షి :**ఆర్జీ-3 ఏరియాలో నర్సరీ టెండర్ ప్రక్రియపై ఫారెస్ట్ కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెండర్ ఎస్టిమేట్‌లో ఉన్న లోపాల కారణంగా తాము భారీ నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని, టెండర్ లోని లోపాలను సవరించి సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఫారెస్ట్రీ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సుంకర విజయ కుమార్ సోమవారం ఆర్జీ-3 ఎస్వోటు జీఎం ఏం.రాంమోహన్ కి వినతిపత్రం అందచేశారు. ఈ నెల 23వ తేదీన ఎస్వోటు జీఎం చాంబర్ లో జరిగిన వెండర్ మీట్‌లో ఫారెస్ట్ కాంట్రాక్టర్లు, ఆర్డీ రీజియన్ ఫారెస్ట్రీ డిజిఎం బానోత్ కర్ణ నాయక్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ మేఘన, ఆర్జీ-3 అధికారులు, ఏరియా అకౌంట్ ఆఫీసర్ పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నర్సరీ టెండర్ ఎందుకు వేయడం లేదని అధికారులు ప్రశ్నించగా, కాంట్రాక్టర్లు తమ సమస్యలను వివరించారు. అనంతరం సమస్యలను వ్రాతపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ఆర్జీ-3 నర్సరీ టెండర్‌ను పార్ట్-ఎ, పార్ట్-బీగా రూ.72.28 లక్షల అంచనాతో పిలిచారని, ఇందులో పార్ట్-ఎ కింద మెటీరియల్ కొనుగోలుకు రూ.15.70 లక్షలు, పార్ట్-బీ కింద లేబర్ ఖర్చులకు రూ.56.58 లక్షలు కేటాయించారని, అయితే లేబర్ ఖర్చులలో మిసిలేనియస్, టెక్నికల్ మేస్త్రీ, వాచర్ జీతాలు తీసివేసిన తర్వాత సుమారు రూ.47.58 లక్షలతో ఏడాది పాటు 7 లక్షల మొక్కల పరిరక్షణ పనులు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు.అయితే, ఈ పనులకు అవసరమైన కార్మికులకు 12 శాతం సీఎంపీఎఫ్, 8.33 శాతం బోనస్, 7 శాతం ఈపీఎస్‌తో కూడిన కనీస వేతనాలు చెల్లించాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, వాటికి సంబంధించిన సరైన బడ్జెట్‌ను ఎస్టిమేట్‌లో చూపలేదని కాంట్రాక్టర్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. రోజుకు సగటున 25 మంది కార్మికులు అవసరమవుతారని, వారికి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లిస్తే సుమారు రూ.54 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో టెండర్ వేస్తే లాభం లేకుండా రూ.6 నుంచి 7 లక్షల వరకు నష్టం వాటిల్లే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని నర్సరీ టెండర్ ఎస్టిమేట్‌ను సవరించాలని, ఫారెస్ట్ మాన్యువల్ నిబంధనల ప్రకారం అనుభవం గల కాంట్రాక్టర్లకే అవకాశమివ్వాలని కాంట్రాక్టర్లు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జొన్న కొనుగోలును వెంటనే ఏర్పాటు చేయాలి: రైతులు



**పెద్ద కొడప్గల్ మార్చి 24 (జనంసాక్షి)**: పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం పర్సన్ ఇన్ ఛార్జ్ కే. సురేష్ ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సందీప్ కుమార్ అర్ధవార్షిక నివేదికను సభాముఖంగా చదివి వినిపించారు. సంఘ సభ్యులు రెండువేల రూపాయల ఎఫ్పిఓ జమ చేసి సభ్యునిగా చేరాలని సూచించారు. తదనంతరం రైతులు మాట్లాడుతూ.. జొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. సొసైటీకి సంబంధించిన సుమారు 16 గుంటలను అందుబాటులోకి తీసుకువస్తే రైతులు ధాన్యం వేసుకోవడానికి వెసులుబాటు అవుతుందని తెలిపారు. ఫర్టిలైజర్ సమస్యపై సభ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ శాఖ అధికారులు సభకు రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనగ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఏఈఓలు మహాజన సభ జరిగే సమయంలో సొసైటీలోని కంప్యూటర్ గదిలోనే కూర్చోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్ ఛార్జ్ కే. సురేష్, సొసైటీ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టం క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయం



**గోదావరిఖని, జనంసాక్షి :**కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ముందర న్యాయవాదుల రక్షణ చట్టం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకుగాను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ లకు పాలాభిషేకం చేయడం జరిగింది, అనంతరం మిఠాయిల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవటం సతీష్, సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి ,పాత అశోక్, దిశెట్టి అంజయ్య, కాంగ్రెస్ టిపిసిసి సెక్రెటరీ ప్రకాష్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసి శ్రీనివాస్, వరలక్ష్మి, ముష్కే రవికుమార్, కాదాశి శేఖర్, పోయిల సాగర్, షాన్వాస్, మార్కాపురి తిలక్, వంశీ తదితరులు, పాల్గొన్నారు.

# గ్యాంగ్ ఫైల్స్ నెపరాలపై జిల్లా ఎస్పీ కీలక సమీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి)**గ్యాంగ్ ఫైల్స్ నేరాలపై జిల్లా ఎస్పీ కీలక సమీక్ష నేరస్తులకు శిక్ష పడేలా పక్కా సాక్ష్యాధారాలు సేకరించాలి కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ దొంగతనాలు, దోపిడీలు, రాబరీ నేరాలకు సంబంధించిన గ్యాంగ్ ఫైల్స్ పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.
జిల్లాలో గతంలో నేరాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాల నేర ప్రవర్తన మరియు సాక్ష్యాధారాల సేకరణ వివరాల గురించి క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ గారు, ప్రతి నేరస్తుడి పూర్తి ప్రొఫైల్‌ను పక్కాగా సిద్ధం చేయాలని ఆదేశించారు. వారిపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.నేరస్తులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చూడటమే లక్ష్యంగా, పెండింగ్ కేసుల్లో విచారణను వేగవంతం చేయాలని ఎస్పీ సూచించారు. కోర్టులో నిందితుల నేరాన్ని నిరూపించేలా శాస్త్రీయ మరియు సాంకేతిక సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి, త్వరితగతిన అభియోగపత్రాలను దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా ప్రతీ కేసులో అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు.జిల్లాలో నేరాల నియంత్రణకు గాను ఆపరేషన్ కవచ్ ను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ నిర్ణయించారు. ఈ మేరకు సబ్ డివిజన్ అధికారులు మరియు సీఐలతో చర్చించి, రాత్రి గస్తీలను ముమ్మరం చేయడం, అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం వంటి కీలక సూచనలు చేశారు. ఆధునిక సాంకేతికతను మరియు సిసి కెమెరాల నిఘాను సమర్థవంతంగా వాడుకుంటూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజీ లేకుండా పని చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు.
ఈ సమీక్షా సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ బి. విఠల్ రెడ్డి, వివిధ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, రైటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెద్ద కొడప్గల్ మార్చి 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో మంగళవారం శనగల సేకరణ కేంద్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్, సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ కే. సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సందీప్ కుమార్ మాట్లాడుతూ... శనగ క్వింటాలుకు మద్దతు ధర 5875 రూపాయలు ఉందని, ఎకరానికి 7.13 క్వింటాలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్, పర్సన్ ఇన్ ఛార్జ్ కే. సురేష్, గిర్దావార్ అంజయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సిబ్బంది, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడపరాదు: ఎస్సై

**మార్చి 24 (జనంసాక్షి):** మద్యం సేవించి వాహనం నడపరాదని పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ గేటు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వాహనదారులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, పరిమితి మించి వాహనంలో కూర్చోబెట్టరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

